R. No. M. 3152.
LICENCE NO. 4.

Estd. 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 19 సంచిక 6 | శుక్రవారం — 6-2-48 — నెల్లూరు | వెల 0-2-0



మహాత్ముని దీర్ఘనిద్ర

# భారతపిత బాపూజీ క్రూరహత్య!



సర్వజిత్సంవత్సర పుష్యబహుళ పంచమి శుక్రవారం సా॥ 5-40 లకు (30-1-48) దేశాన్ని విషాదతమస్సులో ముంచి భారతభాగ్య విధాత పావనమూర్తి మహాత్ముని తేజస్సు ఆరిపోయింది. సాయంత్రం అయిదుగంటలకు ప్రార్థన సభాస్థలిలో చేరిన దాదాపు 500 మంది ప్రేక్షకులు మహాత్మునిరాకకు నిరీక్షిస్తుండగా గాంధీజీ బిర్లాభవనంనుండి ప్రార్థన సభాస్థలికి బయలుదేరినారు. మనుమరాండ్రు ఆభాగాంధీ - మనూగాంధీ భుజంపై రెండుచేతులువైచి గబగబా ప్రార్థనాస్థలికి నడచివస్తున్నారు. వేదికకు 15 గజాల దూరంలోకివచ్చేసరికి ఒకవ్యక్తి సమూహంలోనుంచి ఆయనయెదుటకివచ్చి రివాల్వరు పేల్చారు. తదనంతరం దాదాపు 35 నిమిషాలకు ఆయన మరణించారు. హత్యగావించిన యువకుడు అరెస్టుగావించబడినాడు.

భారతజాతిని పునరుద్ధరించుటకై పూర్ణాయుష్మంతుడుగా జీవించవలెనని కోరుకున్న జాతిపిత గాంధీగారికి వాటిల్లిన దారుణ దుర్మరణం భారతదేశాన్ని శోకసాగరంలో ముంచివేసింది.

ఆయన మరణించినప్పుడు ఆయనప్రక్కనే గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్, ఇండియామంత్రులు, పరమాప్తులు వున్నారు. మహాత్ముని తుదిసందేశాన్ని వినుచుండగా లగ వర్గీయ ఏది సభరించింది. గాంధీజీ భౌతికశరీరాన్ని కొన్నాళ్ళవరకు భద్రపరచాలని ప్రముఖుల ఇచ్ఛ. అయినా గాంధీజీ కుమారుడు దేవదాస్‌గాంధీ - కార్యదర్శి ప్యారేలాల్ ఉభయులూ అంత్యక్రియలు జరుపడం సముచితమని చెప్పినారట. చనిపోయిన వెంటనే తనదేహానికి దహనసంస్కారం చేయుమని గాంధీజీ అభిప్రాయము.

గాంధీజీని హత్యచేసిన 24 గంటలకు దహనసంస్కారం ప్రారంభమయింది. బిర్లాభవనంనుండి బయలుదేరిన గాంధీజీ భౌతికదేహం పూరేగింపు ఆయిదుమైళ్ళదూరంలోవున్న పావన యమునానదీతీరంలోనున్న రాజఘట్టానికి చేరింది. మహాత్ముని కుమారుడు రామదాస్‌గాంధీ వేదోక్తంగా సాయం. త్రం 4-35 గంటలకు కర్మకాండ ప్రారంభించారు. చందనపేటికమీదనుంచి మంచి గంధపుచెక్కలతో పేర్చబడిన చితిపైకి గాంధీజీ భౌతికదేహాన్ని అశ్రునయనాలతో ఉత్తరదిశకు శిరస్సు వచ్చేవిధంగా చితిపైపెట్టారు. పూలమాలికలు, అర్ఘ్యమాలలు గాంధీజీ పాదాలమీద నేలాదిపేరుగా కురిపించారు. అందరికంటే ముందుగ ఇండియాలోని బ్రైనా రాయబారి రాష్ట్రపు "లో" పూలమాలవేశారు.

గాంధీజీకలక్రింద రామదాస్‌గాంధి కొరివిపెట్టుతుండగా శ్మశానవాటికవద్ద కలవారు లేనివారు అనేభేదంలేకుండా అందరు ఒక్కుమ్మడిగ ఘొల్లుమనిఏడ్చారు. రాష్ట్రపతి రాజేంద్రబాబు, ఇండియాప్రధాని నెహ్రూజీలు వెక్కివెక్కి ఏడ్వసాగారు. సర్దార్ పటేలు అరగంటవరకు స్థాణువై పోయారు.

చితిపై అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లుచున్నకొలది మెల్లిగా సూర్యుడు పశ్చిమాద్రిలో క్రుంగిపోసాగెను. సూర్యుడు క్రుంగినకొలది గాంధీజీ భౌతికదేహం అదృశ్యమైపోసాగింది. తుదకు సూర్యునితోపాటు గాంధీజీగూడా అంతర్థానంఅయ్యారు. సరిగా సాయంత్రం ఆరుగంటలకల్లా గాంధీజీ అస్థికలుమాత్రం మిగిలింది.

బాపూజీ అస్థికల సంచయనం ఫిబ్రవరి 2 తేది పుణ్యం పేప్త్రంగా జరిగింది. ఆ అస్థికలను పావనగంగోదకంతోకడిగి రాగిపాత్రలో భద్రంచేశారు. సంచయనసందర్భంలో జాడిదనంతా అర్ఘ్యవంతులోనికి యాత్రారు. వీటిని ప్రయాగవద్ద త్రివేణీసంగమంలో కలుపుతారు.

యమునానదీతీరంలో గాంధిమహాత్ముని భౌతికదేహానికి దహనసంస్కారంజరిగిన రాజఘట్టం ఒక యాత్రాస్థలమైపోయింది. మహాత్ముని చితిపేర్చబడిన ఇటుకలవేదికచుట్టూ ముళ్ళతీగలనువేసి కాపలా పెట్టారు. జాతిమతకుల విభేదాలులేకుండ ప్రజలు నిరంతరప్రవాహ సదృశంగా రాజఘట్టానికి వస్తున్నారు.

బిర్లాభవన వెనుకప్రక్కన గాంధీజీహత్య గావించబడిన ప్రదేశంలో మట్టిని పవిత్రపూజా ద్రవ్యంగా ప్రజలు త్రవ్వుకొనివెడుతూ వుండటంచేత ఇప్పటికే ఒక అడుగులోతు గుంటపడింది. ఇకముందెవ్వరు ప్రజలెవ్వరు మట్టిని త్రవ్వకుండ ఆప్రదేశం చుట్టూ యినుపసాలతో దడికట్టారు.


బాపూజీ హత్యచేయబడిన సందర్భంలో ఆయన వస్త్రాలు రక్తరంజితమైపోయాయి. ఆవస్త్రాలను గాంధీజీ ఆశ్రమవాసులు జాగ్రత్తగా భద్రపరిచారు. వాటిని ఏర్పరుపబోతున్న గాంధీజీ వస్తుప్రదర్శనశాలలో పెట్టగలరట. రివాల్వరు దెబ్బలకు గాంధీజీ క్రిందపడినప్పుడు ఆయన కళ్ళజోడు కాలిచెప్పులు ఎగిరి ఆవతలపడినవి. ఆ తత్తరపాటులో వీటిని ఆశ్రమవాసులు వెదకలేరు. తరువాత గాంధీ పాదరక్షలలో ఒకటిమాత్రము ఆయన పడిపోయినచోట దొరకినది. మరొకచెప్పు, కళ్ళజోడు దొరకనేలేదు. ఇదిగూడ గదిలో భద్రపరిచారు.

మహాత్ముని మరణానికి హాహాకారాలు లేచి ప్రపంచం నలుమూలలనుండి సందేశాలు సంతాపాలు అవర్ణనవాహినిగా ప్రవహించాయి. 'మహావాణి మూగవోయింది' అన్నారు ప్రధాని అట్లీ. ఈనష్టం వల్ల విచారం వెలిబుచ్చడానికి మాటలుచాలవన్నారు బ్రిటిష్ విదేశాంగ మంత్రి బెవిన్. దీనానుండి పెరూవరకు పుత్రం ధృవంనుండి దక్షిణధృవంవరకు పిలిపించని వ్యక్తిలేదు. చింతించని జాతిలేదు. ఫ్రాన్సు, ఇటలీ, ఈజిప్టు, అమెరికా, సం. రాష్ట్రాలు, కెనడా, డెన్మార్కు, రష్యా, చైనా, ఆస్ట్రేలియా, ద. ఆఫ్రికా ఇండోనేషియా మొదలుకొని అన్నిదేశాలు, అన్నిరాజ్యాలు తమ అపారఖేదాన్ని వెలిబుచ్చాయి. ద. ఆఫ్రికాలోని భారతీయులు 'కంటికి మింటికి ఏకధారగా' ఏడ్చారు. లండన్‌లోని భారతీయులు విషణ్ణముఖాలతో, విచ్ఛిన్న హృదయాలతో ప్రార్థనలు జరిపారు.

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ మహాపురుషుని కాలిపో యుందన్నారు. శత్రుమిత్రభేదం లేకుండా అందరూ ఆయన మరణానికి దుఃఖాన్ని ప్రకటించారు. పర్ల్ బక్, టాల్‌స్టాయ్, జిన్నా ప్రభృతులు తమ సంతాపాన్ని ప్రకటించారు. ప్రసిద్ధ రచయితలు, రచయిత్రులు బెర్నార్డ్‌షా, పెర్ల్‌బక్, ప్రెస్లీ, ఆల్డస్ హక్స్లీ ఎక్ లు మహాత్ముని నిర్యాణవార్త విని నిశ్చేష్టులైనారు.

(కొనసా 12 పేజీలో—)

# ★ సింహపురికి మహాత్మ గాంధీగారికి సంబంధము ★









## పై రెండు చిత్రములు

31–1–48 తేది ఢిల్లీలోని గాంధీజీ అంత్యక్రియల సందర్భంలో, నెల్లూరు పెన్నానదిలో జరిగిన సంతాపసభకు హాజరైన అశేష ప్రజా సమూహంలోని భాగం.

## మధ్యచిత్రం

ఈ ఛాయాచిత్రం మహాత్మగాంధిగారు 33 సంII నాడు అనగా 1915 సంII నెల్లూరులో జరిగిన మద్రాసురాష్ట్రీయ రాజకీయమహాసభకు విచ్చేసినప్పుడు తీయబడినది.

కూర్చున్నవారు: ఎడమనుండి కుడికి (1) రైట్ ఆనరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రి (2) మహాత్మ గాంధీ (3) స్వర్గీయ రేబాల లక్ష్మీనరసారెడ్డి (4) యస్. శ్రీనివాసయ్యంగార్ గారు.

నిలుచున్నవారు: (1) [illegible] (2) [illegible] (3) [illegible]

శ్రీ కస్తూరీదేవి విద్యాలయమునకు బాపూజీ శంఖుస్థాపన జరుపుట. 1920 సంIIరం మే నెల 11 12 తేదులు.

(12 వ పేజీ తరువాత)

భారతనాయకులందరూ అటువంటివిన్న వార్తతో మూర్ఛిల్లింది. అయినా అహింసకు సోటలేదు. అమృతకౌర్, సరోజిని నాయుడుగారు వంటి వారు హృత్తాంతుల్లోయి కదలించివేస్తాయి.

భారతదేశంలోని ప్రధాననగరాలలో ప్రజలు మహాత్ముని వార్త వినగానే కన్నీరుతో గుమిగూడారు. ప్రతిచోట సభలు జరిగి ప్రజలు అత్యంత శ్రద్ధతో అవివాహాన్ని ప్రకటించారు. ప్రసిద్ధ మహారాష్ట్రీ కోపాలు సామాన్యులకే 21 రోజుల ఉపవాసంతో ప్రకటించారు. గాంధీజీ ఆశయమైన మహారాష్ట్రీకి శాంతంలేని ఆ దారుణాన్ని మాపటికి అయిన అలా ప్రకటించారు.

బ్రిటిషు పార్లమెంటు ఫిబ్రవరి 2 వ తేదీ ఉత్సవంగా సమావేశమైంది. ప్రముఖులంతా తో హార్దిక్యంతో, యొలంకరు, నెహ్రూ, పాటిల్, మసాని, కృపలానీ, హన్సామెహతా మొదలైనవారు గాంధీగారికృషిని స్మరించారు. నెహ్రూ మాట్లాడుతూ "అనేకమూసారుగా అమాయకులైన అనేకమంది స్త్రీ పురుషుల దారుణ కాళికాను ఎలా రక్షించలేకపోయామో అదేవిధంగా మనకు మహా మానిక్యమైన ఆ మహాత్ముని కూడా రక్షించుకోలేకపోవడం మన దేశకాలానికి నిదర్శనం. ఆ జ్యోతి రక్షించడం మనకుగాని మరొక ప్రభుత్వానికిగాని శక్యసాధ్యంకావచ్చు. ఆయినప్పటికీ మనకు ఆరాధ్యదైవం ఆయన ఈ మహనీయమూర్తిని మన లోపంవల్లనే నేడు మనలను వీడిపోవడం ముమ్మాటికీ మనకే సిగ్గుచేటు. భారతజనుల ఒక భారతీయుడే హత్యచేసినందుకు భారతీయులుగాను, హిందూమతాభిమానులు హిందువే హత్య చేసినందుకు హిందువులుగాను, ఇండియా ప్రధానమైవుండి మహాత్ముని రక్షించుకోలేనందుకు నేను లజ్జాభారంతో కృంగిపోతున్నాను" అన్నారు.

మహాత్ముని హత్యకు ఒక హిందూమహాసభ సంఘంవారు బాధ్యత వహించుకోవడం ప్రజల ప్రతిక్రియ రేపింది. హిందూమహాసభ, రాష్ట్రీయ స్వయంసేవక సంఘాలపైన వారి కార్యాలయాలపైన పుట్టిన ప్రజాసమూహాలు దాడులుచేసి నాశనం చేశారు. న్యాయసమ్మతిలో పోలీసుల ద్వారా ప్రభుత్వం నిర్బంధంగా అణచివేస్తుంది. రౌడీతనంగాని లేదా ఏదీ సమయంకాదని ప్రజలను పరిపాలనా హెచ్చరించారు. ప్రభుత్వం పాయుధసైన్యాలను అణచివేసిన తీరుతెన్నులు నెహ్రూ గర్హించారు.

విచార సూచక చిహ్నమాత్రంగా ప్రభుత్వం రాజీనామాలివ్వాలని భారతదేశపాలు గ్రకోటం కొత్త పరిస్థితుల నెదుర్కొనడంలో ప్రభుత్వానికి పూర్తి సహాకారమివ్వ సంసిద్ధులుగా వున్నామని జయప్రకాష్ నారాయణ ఢిల్లీలో ఒక పత్రికావిలేకరితో ప్రకటించారు.

ఆర్. యస్. యస్. ను ప్రభుత్వం నిషేధించింది.

లండన్ క్రైస్తవపత్రిక సంపాదకీయం వ్రాస్తూ పాకిస్థాన్ ఇండియన్ యూనియన్లకు సుహృద్భావ సంబంధాలు నెలకొల్పడానికి ఇదే అదును అని ప్రకటించింది.

మహాత్ముడు తన మరణానికిముందు కాంగ్రెసు పత్రిక హరిజన్ పత్రికలో "ఆఖరి విల్లు" అనే పేరుతో తన అభిప్రాయాలను వ్రాసివుంచారు. కాంగ్రెసు కాన్స్టిట్యూషనల్ ప్రజాసంఘ రిపోర్టును చదివి తన అభిప్రాయాలను వ్రాశారు. ఆయనకు కొన్నిగంటల లోపలనే మరణించారు.

ఆ వ్రాతసారాంశాల్లో కాంగ్రెసుకు కేవలం ప్రజాసేవకులుగా ఉండాలని గమనాంకుతున్నవారే వుండాలని, అహింసాత్మక పైనికపద్ధతిలో సుశిక్షితంగా వుండాలన్నారు.

## సావర్కార్ అరెస్టు

బొంబాయిరాష్ట్రంలో నం. 5 నంబర్ను చేపట్టిన పర్యవసానంగా శ్రీ వి డి సావర్కార్, బొంబాయిరాష్ట్రీ మహాసభలత్యాజులు ప్రభుత్వం అరెస్టుచేశారు.

## గుంటూరుజిల్లా రైతుకాంగ్రెసు కార్యదర్శి సంతాపం

గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వెలిగళ్ల సత్యనారాయణగారు ప్రకటిస్తున్నారు.

ప్రపంచవిదిత ప్రజాకోటి నాయకుడు, భారతభాగ్యవిధాత, భారతదేశమునకు సత్య అహింసల ద్వారా సంపూర్ణ స్వాతంత్ర్యము చేకూర్చిన మహామహుడు మహాత్మాగాంధిగారి ఘోర హత్యాకాండ వార్తను వినినంతనే నేను నిర్ఘాంతపోయినాను నేనే కాదు ప్రపంచ సిరిత ప్రజాకోటియంతయు మహాత్మా గాంధిగారి ఘోర హత్యావార్తను వినినంతనే నిర్ఘాంతపడిపాదపిచెప్పుట అతిశయోక్తికాదు. ముఖ్యముగా భారతరైతాంగమునకు లోపలి అకాలమరణమువలన తీరనిశోకము కలిగినది మహాత్మా గాంధిగారి అకాలమరణమునకు గుంటూరుజిల్లా రైతాంగము తరపున నేను సంతాపమును వెలిబుచ్చుచూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని భగవంతుని ప్రార్థించుచున్నాను.

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 4/48

In the matter of appointment of guardian to the minors:-

(1) Md. Khaja Mohiddin (2) Fathimunisa-

Md. Rahamthulla—Petitioner)

యీనెంబరు పిటీషనరును మైనరు (1. Md. Khaja Mohiddin (2) Fathimunisa లకు గార్డియనుగా యేర్పాటుచేసి Late Md. Nabi Saheb estate వల్ల వారలకు రావలసిన భాగమైనా National Life Insurance Policy No. 26568 W. E. Calcutta for Rs 2000/-లు. మొత్తంను draw చేయుటకున్నూ యింకా యితర వాస్తులు draw చేయుటకున్నూ తన్ను గార్డియనుగా appoint చేయించమని కోరుచూ మోషనుదాఖలు చేసినందుకు ఆక్షేపణయున్నవారు తే 9—2—48 దిన యీ కోర్టుకు హాజరై తెల్పుకొనవలెను.

మహమ్మద్ రఫీఖద్దీన్ అహ్మద్ అన్సారీ,
పిటీషనర్ల అడ్వకేటు

నెల్లూరు జిల్లా కోర్టులో.

O. P. No 3/48

In the mather of grant of a Succession Certificate to the legal heirs of the deceased Nabi Saheb Petitioners:- (1) Bijanbi Saheba and 5 Others.

యీనెంబరు పిటీషనర్లు తాము లేటు Md. Nabi Saheb కు వారసులమనిన్నీ సదరు నబీ సాహెబు ఎస్టేటుకాలూకు ఆతనికి రావలసిన National Life Insurence Policy bearing No 26568 W.E. Calcutta for Rs. 2000/-లు మొత్తం రాబట్టుకొనుటకు తమ పేర Succession Certificate యిప్పించమని యీ నెంబర్ను పిటీషను దాఖలుచేసినందుకు ఆక్షేపణయున్నవారు తే 9—2—48 దిహాజరయి తెల్పుకోవలెను.

మహమ్మద్ రఫీఖద్దీన్ అహమ్మద్ అన్సారీ,
పిటీషనర్ల అడ్వకేటు.

ఫిబ్రవరి 20 ★ మీ కందఱకూ దర్శనమిస్తుంది
క్రిందిచోట్ల వేచియుండండి.

ఛత్రపతివారి

రాధిక



★

కాకినాడ
రాజమండ్రి
బెజవాడ
గుంటూరు
తెనాలి
ఏలూరు
బందరు
బళ్లారి
కర్నూలు

★





ఓరె ఓరెపిల్లా - ఊసులాడవు
నా కొసియాడవు - ఎందుకె యీకోపం
ఓరెపిల్ల - ఏటో నాపాపం
ఏటి పిల్లదా సారవ - దెయ్యిటియ్
ఎందుకునాతో గొడవ - ఎల్లిపో
సీకునాకు ఊసులేటి - నిన్ను సూసేదేటి
పిల్లదా నిన్ను సూసేదేటి

డైరెక్టరు:
పి. పి. టి.
సదాశివమ్

★

వివరాలకు
ఛత్రపతి పిక్చర్సు (మద్రాసు) లిమిటెడ్
4 అక్బారుసాహెబ్‌వీధి — మద్రాసు. 18.

చమేరియా రిలీజు

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandevari St. & 159 Thipparajuvari St. Nellore